# పితృస్వామ్య, మాతృస్వామ్య కుటుంబ వ్యవస్థలు

## కుటుంబం

- కుటుంబం (Family)- Famulas అనే రోమన్ భాష పదం. ఫ్యామిలియా అనే లాటిన్ పదం నుంచి ఉద్భవించింది. ఇది గృహస్థాపనను సూచిస్తుంది. వారి జీవిత కాలంలో ముఖ్యమైన దశల్లో కలిసి జీవిస్తున్న వ్యక్తుల సమూహాన్ని సూచిస్తుంది.
- సామాజిక సంస్థ, మానసిక సంబంధాల ద్వారా ఒకరికొకరు కట్టుబడి ఉంటారు.
- మెకైవర్ – పిల్లలను కనడం, పెంచడం, విధులు నిర్వహించడానికి స్థిరమైన లైంగిక సంబంధం కుటుంబం అని అన్నారు.
- కుటుంబంలో మౌలిక కుటుంబం (Elementry Family) అంటే భార్య, భర్త, పిల్లలు కలిగి ఉండేది.

## కుటుంబం లక్షణాలు

- ప్రతి సమాజంలో కుటుంబ వ్యవస్థ ఉంటుంది. కుటుంబ సంబంధాల స్వభావం, కుటుంబాల రకాలు మారుతూ ఉంటాయి.
- ఉదాహరణకు భారతదేశంలో కుటుంబ సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి.
- నామకరణం అనేది కుటుంబాల్లో ప్రబలంగా ఉన్న అచారం. ఒక్కో కుటుంబానికి ఒక్కో పేరు ఉంటుంది.
- కుటుంబం అనేది సామాజిక సంస్థ అతి చిన్న యూనిట్ అని స్పష్టంగా తెలుస్తుంది.
- ఒక సమూహంతో రూపొందించబడింది.
- కుటుంబం మూలాలను గుర్తించడం చాలా కష్టం అయితే, ఇది ప్రాచీన కాలం నుంచి ఉనికి, నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికత కూడా కుటుంబ వ్యవస్థ గురించి మాట్లాడుతుంది.
- కుటుంబం అనేది ముఖాముఖి సంబంధాల ద్వారా వర్గీకరించిన ఒక చిన్న సమూహం. ఒక కుటుంబంలోని సభ్యులు తమ కుటుంబంతో తమను తాము సన్నిహితంగా గుర్తించుకుంటారు.
- కుటుంబ స్వభావం, కుటుంబ నాయకుడు ద్వారా నిర్ణయించబడుతుంది. పితృస్వామ్య లేదా మాతృస్వామ్య కుటుంబం ఉండవచ్చు. పితృస్వామ్య కుటుంబంలో తండ్రి కుటుంబానికి అధిపతి. మాతృస్వామ్య కుటుంబంలో తల్లి కుటుంబ నాయకురాలు

## కుటుంబం విధులు

- ఒక కుటుంబం మాత్రమే నెరవేర్చగల కొన్ని విధులు ఉన్నాయి. ఈ విధులను కుటుంబ ప్రాథమిక విధులు అంటారు.
- ఒక వ్యక్తి ద్వితీయ విధులను సమాజంలోని పాఠశాలలు, కళాశాలలు, ఇతర సామాజిక సంస్థలు వంటి ఇతర సంస్థలు కూడా నెరవేర్చవచ్చు.

## ప్రాథమిక విధులు

**లైంగిక నియంత్రణ :** కుటుంబం అనేది లైంగిక కోరికలను నెరవేర్చి, నిర్వహించే, నియంత్రించే సామాజిక సంస్థ. హిందూ చట్టం ప్రకారం లైంగిక సాఫల్యం కుటుంబ జీవితంలోని ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటి

- సంతానోత్పత్తి లేదా పునరుత్పత్తి రెండు కారణాల వల్ల అవసరం. కుటుంబ వారసత్వాన్ని అందించడం, మొత్తం మానవ జాతి మనుగడను నిర్ధారించడం.
- సొసైటీతో సరైన పరస్పర చర్చ. ఒక కుటుంబం సమాజంలోని ఇతర సభ్యులతో సమర్థవంతంగా పాలుపంచుకోవడంలో విఫలమైతే అది ఎప్పటికీ తగిన సామాజిక స్థాయిని సాధించదు. మనిషి ఒక సామాజిక జీవి. అతను లేదా ఆమె నివశించే సమాజం నుంచి ఎవరూ ఒంటరిగా ఉండటం అసాధ్యం.
- పిల్లలను రక్షించడం, సంరక్షణ చేయడం, పిల్లల చిన్నతనంలో వారి సంరక్షణ బాధ్యతను చూసేది కుటుంబం మాత్రమే.



## ద్వితీయ విధులు

- ఉత్పత్తి, వినియోగం రెండింటిలోనూ కుటుంబం ఒక ముఖ్య యూనిట్. ఆదాయం కారణంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించడం ఆధునిక కుటుంబం ప్రధాన విధి.

**విద్యా పనితీరు:** ఆధునిక ప్రపంచంలో ఒక పిల్లవాడు అధికారిక పాఠశాల, కళాశాలల్లో ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకుంటాడు. అదే సమయంలో పిల్లవాడు తన మాతృభాషను నేర్చుకుంటాడు. ఇంట్లో నైపుణ్యాలు, ప్రతిభను సంప్రదాయాలను పొందుతాడు.

**మతపరమైన విధి:** తల్లిదండ్రుల నుంచి వివిధ మతపరమైన ధర్మాలను నేర్చుకునే పిల్లలకు మతపరమైన శిక్షణ కోసం కుటుంబం కేంద్రంగా ఉంటుంది. ఆచారాలు, వేడుకలు పూజలు నిర్వహిస్తారు. ఇది పిల్లల్లో దృక్పథాన్ని కలిగిస్తుంది.

**వినోదం:** కుటుంబం వారి సభ్యులకు వినోదం అందిస్తుంది. విందు, కలయిక, వివాహం, పండుగ వంటి అనేక సందర్భాల్లో సభ్యుల మధ్య పరస్పర చర్చ ఆనందాన్ని పెంచుతుంది.

## కుటుంబంలోని రకాలు

**వివాహం ఆధారాలు**

- బహుభార్యత్వంలో జీవిత భాగస్వామి ఒకరు ఏకకాలంలో ఒకటి కంటే ఎక్కువ మంది జీవిత భాగస్వాములను కలిగి ఉండగలరు. వివాహాన్ని ఒక జీవిత భాగస్వామికి మాత్రమే పరిమితం చేసే కుటుంబాలను ఏకస్వామ్య కుటుంబాలు అంటారు.

**నివాసం ఆధారంగా..**

**పితృస్థానిక కుటుంబం**

- వివాహం తర్వాత భార్య తన భర్త కుటుంబంలో నివసించే కుటుంబాన్ని పితృస్థానిక కుటుంబం అంటారు. ఈ కుటుంబం కూడా పితృస్వామ్య కుటుంబం.

**మాతృస్థానిక కుటుంబం**

- వివాహానంతరం భర్త తన భార్య కుటుంబంలో నివాసం ఉండే కటుంబాన్ని మాతృక కుటుంబం అంటారు. ఇది పితృస్వామ్య కుటుంబానికి వ్యతిరేకం. ఈ రకమైన కుటుంబం కూడా మాతృస్థానిక, మాతృస్వామ్య కుటుంబం అంటారు.

**ద్వితీయ కుటుంబం**

- ఈ రకమైన కుటుంబంలో వివాహం తర్వాత వివాహిత జంట ప్రత్యామ్నాయంగా తమ నివాసాన్ని మార్చుకుంటారు.
- కొన్నిసార్లు తన భర్త ఇంట్లో చేరుతుంది. మరి కొన్ని సమయాల్లో భర్త భార్య ఇంట్లో ఉంటాడు. అందుకే ఈ రకమైన కుటుంబాన్ని మారుతున్న కుటుంబం అని కూడా అంటారు.

**నియోలోకల్ కుటుంబం**

- వివాహం తర్వాత కొత్తగా పెళ్లయిన జంట తమ తల్లిదండ్రులకు సంబంధం లేకుండా కొత్త కుటుంబాన్ని స్థాపించి కొత్త ప్రదేశంలో స్థిరపడినప్పుడు ఈ రకమైన కుటుంబాన్ని నియోలోకల్ అంటారు.

## పరిమాణం, నిర్మాణం ఆధారంగా

**న్యూక్లియర్ ఫ్యామిలీ**

- న్యూక్లియర్ ఫ్యామిలీ అంటే భర్త, భార్య, వారి పెళ్లికాని పిల్లలతో కూడిన కుటుంబం. న్యూక్లియర్ ఫ్యామిలీ చాలా చిన్నది. ఇది స్వయం ప్రతిపత్తి కలిగిన యూనిట్. పెద్దల నియంత్రణ ఉండదు. ఎందుకంటే నూతన వధూవరులు పెద్దల నుంచి స్వతంత్రంగా తమ కోసం ప్రత్యేక నివాసాన్ని ఏర్పాటు చేసుకుంటారు. దీన్ని ప్రైమరీ ఫ్యామిలీ అని కూడా అంటారు.

**ఉమ్మడి లేదా విస్తరించిన కుటుంబం**

- ఇందులో మూడు నుంచి నాలుగు తరాల సభ్యులు ఉంటారు. ఇది మాతృ బిడ్డ పొడిగింపు. ఈ కుటుంబం సన్నిహిత రక్త సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. ఇది హిందూ సమాజంలోని ఉమ్మడి కుటుంబం లాంటిది. పెద్ద మగ సభ్యుడు కుటుంబానికి అధిపతి. ఇది ఉమ్మడి నివాసం. ఉమ్మడి వంటగది, ఆస్తి భాగస్వామ్యం, కర్మ బంధాల పనితీరు, పరస్పర బాధ్యతలు, మనోభావాల ద్వారా వర్గీకరిస్తారు. విస్తరించిన కుటుంబంలో తండ్రి తల్లి, వారి కుమారులు, వారి భార్య అవివాహిత కుమార్తెలు, మనవరాళ్లు, తాతా, అమ్మమ్మ, మేనమామలు, అత్తమామలు, వారి పిల్లలు మొదలైన వారు ఉంటారు. ఈ రకమైన కుటుంబం గ్రామీణ సమాజంలో లేదా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో ఉండేది.

## సంతతి ఆధారంగా కుటుంబం

**పితృవంశ/ పితృస్వామ్య కుటుంబం**

- తండ్రి వంశం ద్వారా సంతతి లేదా పూర్వీకుల నిర్ణయించి, తండ్రి ద్వారా కొనసాగే కుటుంబాన్ని పితృవంశ కుటుంబం అంటారు. ఆస్తి, ఇంటి పేరు తండ్రి వంశం ద్వారా సంక్రమిస్తాయి.

**మాతృవంశ కుటుంబం**

- మాతృవంశ కుటుంబానికి మాతృవంశాను క్రమం ద్వారా నిర్ణయిస్తారు. ఆస్తి, ఇంటిపేరు తల్లి ద్వారా సంక్రమిస్తాయి.

**కుటుంబ వ్యవస్థకు సంబంధించిన చట్టాలు:**

- హిందూ మహిళా ఆస్తి చట్టం (1837) భర్త చనిపోతే పిల్లలు , భార్యకు ఆస్తి చెందుతుంది.
- వైవాహిక మహిళ ఆస్తి చట్టం (1874)
- హిందూ దత్తత, నిర్వహణ చట్టం (1956)
- (దత్తత ఇవ్వటానికి, తీసుకోవడానికి జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి)
- కుటుంబ న్యాయస్థానాల చట్టం (1984)
- సరోగసీ (రెగ్యులేషన్) రూల్స్ 2022:
- ప్రభుత్వం సరోగసీ (నియంత్రణ)చట్టం 2021 ప్రకారం సరోగసీ రూల్స్ 2022ని జారీ చేసింది.
- అద్దె తల్లిపై ఏదైనా సరోగసీ ప్రక్రియ ప్రయత్నాల సంఖ్య 3 సార్లు మాత్రమే పరిమితం చేయబడింది.
- మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ 1971 ప్రకారం ఆమెకు అబార్షన్ కోసం అనుమంతివచ్చు.
- పిల్లలపై తనకున్న అన్ని హక్కులను వదులుకోవడానికి ఒప్పందం ద్వారా ఆమె సమ్మతిని ఇవ్వాలి. బిడ్డ లేదా పిల్లలను ఉద్దేశించిన జంటకు అప్పగించాలి.
- అద్దెగర్భం కోసం ప్రసవానంతర ప్రసవానికి సంబంధించి సమస్యలను కవర్ చేస్తూ 36 నెలల కాలానికి బీమా కవరేజ్ సరోగేట్ మదర్‌కి కల్పించాలి. డిస్ట్రిక్ట్ మెడికల్ బోర్డ్ నుంచి పిల్లలు జంటలో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు వంధ్యత్వానికి సంబంధించిన సర్టిఫికేట్ పొందాలి.
- పిల్లలను పొందాలనుకునే జంటలకు అర్హత సర్టిఫికేట్ తప్పనిసరి. 23 నుంచి 50 సంవత్సరాల మధ్య (భార్య), 26 నుంచి 55 సంవత్సరాల మధ్య (భర్త) వయసును కలిగి ఉండాలి.
- వాణిజ్య సరోగసీకి ఐదేళ్లు జైలు శిక్ష, ఐదు లక్షల రూపాయల వరకు జరిమాన విధించవచ్చు.
- నేషనల్ అసిస్టెంట్ రిప్రోడక్టివ్ టెక్నాలజీ అండ్ సరోగసీ బోర్డ్ (ఎన్ఏఆర్‌టీఎస్‌బీ) చైర్ పర్సన్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి.
- సరోగేట్ తల్లి 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల వివాహిత తన సొంత బిడ్డను కలిగి ఉండాలి.
- ది హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్ 1956 (హెచ్ఏఎంఏ
- జువైనెల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ– రక్షణ) చట్టం 2015
- పిల్లల సంరక్షణ, రక్షణ రూల్స్ 2016, అడాప్షన్ రెగ్యులేషన్స్ 2017
- సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (సీఏఆర్ఏ) అనేది నోడల్ బాడీగా వ్యవహరిస్తున్న చట్టబద్ధమైన సంస్థ.
- పిల్లలు దత్తతకు సంబంధించి విషయాలను న్యాయ మంత్రిత్వ శాఖ, మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది.
- **కేరింగ్స్ :** చైల్డ్ అడాప్షన్ రిసోర్స్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ సిస్టమ్ అనేది ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్. దత్తత వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడానికి, వివిధ స్థాయిల్లో ఆలస్యాన్ని తగ్గించడానికి రూపొందించిన నిర్వహణ సంస్థ.

## అధికారం ఆధారంగా

**పితృస్వామ్య కుటుంబం**

- ఈ రకమైన కుటుంబ అధికారం లేదా అధికారం తండ్రిగా భావించే కుటుంబంలోని పెద్ద మగ వ్యక్తి చేతుల్లో ఉంటుంది. అతను కుటుంబంలోని ఇతర సభ్యులపై సంపూర్ణ అధికారం కలిగి ఉంటాడు. అతని మరణం తర్వాత అధికారం కుటుంబంలోని పెద్ద కొడుకుకు బదిలీ అవుతుంది. ఈ రకమైన కుటుంబంలో వివాహం తర్వాత భార్య అతని నివాసంలోకి వస్తుంది. హిందువుల్లో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పితృస్వామ్య కుటుంబానికి చక్కని ఉదాహరణ.

**మాతృసామ్య కుటుంబం**

- ఈ రకమైన కుటుంబం పితృస్వామ్య కుటుంబానికి వ్యతిరేకం. ఈ కుటుంబంలో అధికారం కుటుంబంలోని పెద్ద మహిళా సభ్యురాలిపై ప్రత్యేకించి భార్య లేదా తల్లి చేతిలో ఉంటుంది. ఆమె కుటుంబంలోని ఇతర సభ్యులపై సంపూర్ణ అధికారం లేదా అధికారాన్ని కలిగి ఉంటుంది. కుటుంబ ఆస్తులన్నీ ఆమె సొంతం ఈ కుటుంబంలో సంతతి తల్లి ద్వారా తెలుస్తుంది. తల్లి నుంచి పెద్ద కుమార్తెకు అధిపతిగా బదిలీ అవుతుంది. మాతృస్వామ్యంలో భర్త తన భార్య ఆధీనంలో ఉంటాడు.

**ఉదా:** ఈ రకమైన కుటుంబం కేరళలోని నాయర్‌లో, అసోం లోని గారో, ఖాసీ తెగల్లో కనిపిస్తుంది.

**బి.పురుషోత్తం రెడ్డి**
ఫ్యాకల్టీ
ఏమర్స్ విల్
9030925817



---

### విద్య, ఉద్యోగ సమాచారం

**నేవీలో 'అగ్నివీర్'**

**ఇండియన్ నేవీలో అగ్నివీర్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- పోస్టులు: అగ్నివీర్ (సీనియర్ సెకండరీ రిక్రూట్– ఎస్ఎస్ఆర్)
- అర్హతలు: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులతో ఉత్తీర్ణత. లేదా డిప్లొమా/ తత్సమాన కోర్సు ఉత్తీర్ణత
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 27
- వెబ్‌సైట్: https://www.joinindiannavy. gov.in

**ఐపీపీబీలో...**

**ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపీపీబీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 54
- పోస్టులు: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్ (ఐటీ ఎగ్జిక్యూటివ్)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 24
- వెబ్‌సైట్: https://www.ippbonline.com

**ఐఐటీలో...**

**ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ-బాంబే)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 23
- పోస్టులు: సీనియర్ టెక్నికల్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ సూపరింటెండెంట్, టెక్నికల్ సూపరింటెండెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 7
- వెబ్‌సైట్: https://www.iitb.ac.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్: జనరల్ ఎస్సే, భారత దేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# జట్టు కట్టాలనే లక్షణం వచ్చి జట్లలో ఆడే ధైర్యం లేని దశ?

**టెట్ ప్రత్యేకం**
**సైకాలజీ**


1. ఒకసారి ఫలదీకరణం జరిగితే ఎంతమంది శిశువులు పుడతారు?
   1) ఒకరు
   2) ఇద్దరు
   3) ఒకరు లేదా ఇద్దరు
   4) చెప్పలేం
2. సమరూప కవలలు జన్మించడానికి ఫలదీకరణం ఎన్నిసార్లు జరగాలి?
   1) రెండుసార్లు 2) ముడుసార్లు
   3) చెప్పలేం 4) ఒకసారి
3. జైగోట్ లేదా సంయుక్త బీజం సమవిభజన జరిగితే ఏర్పడేది?
   1) అసమరూప కవలలు
   2) సమరూప కవలలు
   3) సమ లేదా అసమరూప కవలలు
   4) సమ, అసమరూప కవలలు
4. అసమరూప కవలలు ఏర్పడటానికి ఫలదీకరణం ఎన్నిసార్లు జరుగుతుంది?
   1) ఒకసారి
   2) రెండుసార్లు
   3) ఒకసారి లేదా రెండుసార్లు
   4) నిర్దిష్టంగా చెప్పలేం
5. హర్లాక్ ప్రకారం కవలల వికాసం సాధారణ శిశువుల కంటే?
   1) సమానం 2) తక్కువ
   3) ఎక్కువ 4) పైవన్నీ
6. కవలల్లో కణాల వికాసం ఆలస్యంగా జరుగుతుందని అన్నదెవరు?
   1) హర్లాక్ 2) జాన్సన్
   3) అసోబెల్ 4) బ్లాడ్జ్
7. సమరూప కవలం పరంగా సరైన వాక్యం?
   1) ప్రతి శిశువు ప్రత్యేక జరాయువు సంచి కలిగి ఉంటారు
   2) వీరు ఒక ఆడ లేదా ఒక మగ లేదా ఎవరైనా కావచ్చు
   3) కచ్చితంగా సమజాతి శిశువులే
   4) వీరు కచ్చితంగా దుఃఖాలకు భిన్న లైంగిక జాతి శిశువులే
8. వ్యక్తి సుఖ దుఃఖాలకు కారణం జన్యువులే అని అన్నదెవరు?
   1) ఉడ్‌వర్త్ 2) ఆల్పోర్ట్
   3) వాట్సన్ 4) గాల్టన్
9. 'జన్యువులు కాకుండా వ్యక్తిపై ప్రభావం చూపే ప్రతిదీ పరిసరమే' అన్నవారు?
   1) బోరింగ్ 2) లాంగ్‌ఫీల్డ్
   3) వెల్డ్ 4) పై అందరూ
10. 'వ్యక్తి జీవితం ప్రారంభమైన నాటి నుంచి అతడిపై ప్రభావం చూపే ప్రతి బాహ్య కారకం పరిసరమే' అన్నది?
    1) బోరింగ్ 2) వాల్సన్
    3) ఉడ్‌వర్త్ 4) 1, 3
11. నేర స్వభావం అనువంశికంగా వచ్చేది కాదు. ఇది సాంఘిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సమాజంతో జరిగే సంఘర్షణ వల్ల ఏర్పడుతుందని పరిశోధనలో తెలిపినది?
    1) ఉదయ్ శంకర్
    2) భాను ప్రకాశ్
    3) శ్రీనివాసన్
    4) విజయ్ మాల్యా
12. పరిసర ప్రభావం వల్ల వివిధ వృత్తుల ద్వారా తమ కుటుంబాలను పోషించడానికి రోడ్లపై గడిపై వారే వీధి బాలలు అని నిర్వచించినది?
    1) యునెస్కో 2) రాడ్కే
    3) ఉదయ్ శంకర్ 4) బ్లేన్
13. పరిసరాల్లో భాగమైన ప్రసార సాధనాలు 18 సం.లలోపు పిల్లలపై తీవ్ర వ్యతిరేక ప్రభావాన్ని చూపుతున్నాయని తెలిపిన పుస్తకం?
    1) After death of childhood
    2) Urbanisation
    3) Culture and civilization
    4) Media and effects
14. After death of childhood గ్రంథ కర్త ఎవరు?
    1) గిల్లిన్
    2) డెవిడ్ బకింగ్‌హామ్
    3) రూసో
    4) అల్లెన్ స్టానిస్
15. శిశు వికాసం సరిగా జరగటానికి ఉండాల్సిన పరిసర విధానం?
    1) నిర్బంధ రహితం
    2) బాధ్యతాయుత పెంపకం
    3) సాకనుకూల అవగాహన పెంచే సమాజం
    4) పైవన్నీ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 2 | 4.4 |
| 5. 2 | 6. 4 | 7. 3 | 8.2 |
| 9. 4 | 10. 3 | 11.1 | 12.4 |
| 13.1 | 14. 2 | 15.4 | |

## వికాస దశలు పార్ట్ బి

1. బడి బయటి పిల్లలు ఏర్పడటానికి గల ప్రధాన పాఠశాల కారణం?
   1) విచ్ఛిన్న కుటుంబాలు
   2) ఆర్థిక సామాజిక స్థితిగతులు
   3) సంక్లిష్ట కరికులం, ఉపాధ్యాయుని నియంతృత్వ పోకడ
   4) పైవన్నీ సరైనవే
2. భారత్‌లోని సాధారణ, బాలకార్మిక శిశు నిష్పత్తి?
   1) 2:1 2) 50:1
   3) 11:1 4) 100:1
3. యునిసెఫ్ గణాంకాల ప్రకారం ఏ నిష్పత్తిలో పిల్లలకు టీకాలు అందటం లేదు?
   1) 5:1 2) 3:1
   3) 2:1 4) 10:1
4. 'నేటి విద్యా విధానంలో చదువు పూర్తి చేసినప్పటికీ నాణ్యత లేదు' అని తెలిపిన వారు?
   1) RTE 2) NCF
   3) NEP 4) శాడ్లర్ కమిషన్
5. ప్రజ్ఞ పతాక స్థాయికి చేరే, ఉద్వేగ స్థిరత్వాలు గల దశ?
   1) ఉత్తర కౌమారం
   2) వయోజనం
   3) పూర్వ బాల్యం
   4) ఉత్తర బాల్యం
6. సమయ భావన, బరువు భావన, ప్రాదేశిక భావనలు ఏర్పడే దశ?
   1) పూర్వ బాల్యం 2) శైశవం
   3) ఉత్తర కౌమారం 4) ఉత్తర బాల్యం
7. ఆత్మ భావన, అన్వేషించే వయస్సు, క్రీడా దశ, ప్రీ స్కూల్ ఏజ్ అని పిలవబడే దశ?
   1) పూర్వ బాల్యం 2) ప్రీ ప్రైమరీ
   3) ప్రైమరీ 4) ఉత్తర బాల్యం
8. ప్రాక్ యవ్వన విలంబనత్వం ఏ రెండు దశల మధ్య కనిపిస్తుంది?
   1) యవ్వనం, పూర్వ కౌమారం
   2) యవ్వనం, ఉత్తర కౌమారం
   3) ఉత్తర బాల్యం, యవ్వనం
   4) పూర్వ కౌమారం, ఉత్తర కౌమారం
9. ఐదు సం.లోపు పిల్లల్లో పౌష్టికాహారం అందని శిశువుల నిష్పత్తి?
   1) 3:1 2) 10:1
   3) 2:1 4) 15:1



10. శీతోష్ణస్థితికి జరిగే తొలి సర్దుబాటు ఏ దశలో కనిపిస్తుంది?
    1) శైశవం 2) జనన పూర్వం
    3) బాల్యం 4) నవజాతం
11. విటమిన్ -ఎ లోపం సవరించబడే పిల్లల నిష్పత్తి యునిసెఫ్ రిపోర్ట్ ప్రకారం?
    1) 5:1 2) 4:1
    3) 3:1 4) 2:1
12. పోటీ ఆటల దశగా వర్ణించబడేది?
    1) పూర్వ బాల్యం
    2) ఉత్తర బాల్యం
    3) శైశవం
    4) కౌమారం
13. సవాళ్లను ఎదుర్కొనే మానసిక శక్తిని కోల్పోయి తప్పించుకునే తత్వం కలిగి ఉండే VOID అనే ప్రత్యేక లక్షణం ఏ దశలో ఏర్పడుతుంది?
    1) వయోజనం
    2) నడివయస్సు
    3) పూర్వ కౌమారం
    4) ఉత్తర కౌమారం
14. యవ్వనం కౌమార దశ పరంగా సరైన వాక్యం?
    1) యవ్వనం కేవలం శారీరక మార్పును తెలిపితే కౌమారం అన్ని మార్పులను సూచిస్తుంది
    2) యవ్వనం, కౌమారం రెండూ ప్రత్యామ్నాయ పదాలు
    3) ఈ రెండు అర్థ భేదం లేని సమాన లక్షణాలు గల దశలు
    4) యవ్వనం విస్తృతార్థంలో వాడితే కౌమారం పరిమితార్థంలో తెలుపబడుతుంది
15. జట్టు కట్టాలనే లక్షణం వచ్చి జట్లలో ఆడే ధైర్యం లేని దశ?
    1) ఉత్తర బాల్యం 2) పూర్వ బాల్యం
    3) కౌమారం 4) వయోజనం
16. కౌమారదశను ఎలా వర్ణిస్తాం?
    1) ఉద్వేగ అస్థిరాల దశ
    2) ఒడిదుడుకుల దశ
    3) వ్యక్తి పూజ దశ 4) పైవన్నీ
17. ఆరో తరగతి చదివే తన అక్క పుస్తకంలోని సైన్సు సూత్రాలు 4వ తరగతి చదివే చెల్లెలు వాటిని నేర్చుకోవడం?
    1) మానసిక పరిణతి
    2) సంసిద్ధత
    3) పై రెండు
    4) శారీరక పరిణతి
18. కింది ఏ వాక్యం సరైనది?
    1) విస్తృతమైన వికాసం గుణాత్మకమైనది
    2) పరిమితి గల పెరుగుదల పరిమాణాత్మకమైనది
    3) వయస్సుతో వచ్చే లక్షణాలను చూపే పరిపక్వత గుణాత్మకమైనది
    4) పైవన్నీ సరైనవి
19. వికాసానికి సంబంధించి సరికానిది?
    1) ఇది అవిరళమైనది
    2) ఇది సంకుచితమైనది
    3) ఇది సమగ్రమైనది
    4) అన్నీ సరైనవే
20. సరికాని వ్యాఖ్య?
    1) వికాసంలో అన్ని అంశాలు చర్చించబడతాయి
    2) పెరుగుదల అనేది కేవలం శారీరక వికాసం మాత్రమే
    3) వికాసం అమూర్తమైనది, నిరంతరం కొనసాగేది
    4) అన్నీ సరైనవే
21. వికాసం=.......?
    1) పరిపక్వత X పెరుగుదల
    2) పరిపక్వత X అభ్యాసం
    3) పరిపక్వత X మూర్తిమత్వం
    4) f (పరిపక్వత X అభ్యాసం)
22. విద్యార్థిలో సంసిద్ధత పెంచటానికి ఉపాధ్యాయుడు చేయవలసిన పని?
    1) బోధనోపకరణాలు వాడాలి
    2) హాస్య చతురత కలిగి ఉండాలి
    3) సరళమైన ప్రశ్నలతో బోధన ప్రారంభించాలి
    4) పైవన్నీ
23. సరైన వ్యాఖ్య?
    1) ఉపాధ్యాయుడు తన సంసిద్ధతను బట్టి బోధించాలి
    2) పిల్లల మానసిక పరిణతి బట్టి అందించే విషయ స్థాయి ఉండాలి
    3) పిల్లల సంసిద్ధ బోధనాభ్యసనలో కీలకమైనది
    4) 2, 3
24. గుణాత్మక ప్రక్రియ?
    1) పెరుగుదల 2) వికాసం
    3) పరిపక్వత 4) 2, 3
25. పరిపక్వత అంటే 'జన్య సంకలనం' అన్నది ఎవరు?
    1) క్రెగ్ 2) గెస్సెల్
    3) హర్లక్ 4) ఏదీకాదు
26. పాత్ర సందిగ్ధతను ఏ దశ ఎదుర్కొంటుందని ఎరిక్‌సన్ అభిప్రాయం?
    1) పూర్వ వయోజనం
    2) మధ్య వయోజనం
    3) పరిపక్వ దశ
    4) కౌమార దశ
27. ఫలదీకరణంతో ప్రారంభమయ్యే వికాస దశ?
    1) ప్రినాటల్ దశ 2) నవజాత దశ
    3) శైశవ దశ 4) జైగోట్ దశ
28. కౌశల్జారన దశ?
    1) ఉత్తర బాల్యం
    2) పూర్వ కౌమారం
    3) ఉత్తర కౌమారం
    4) పూర్వ బాల్యం
29. క్రీడా దశ?
    1) పూర్వ కౌమారం
    2) ఉత్తర బాల్యం
    3) పూర్వ బాల్యం
    4) వయోజనం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 3 | 3. 2 | 4. 2 |
| 5. 1 | 6. 4 | 7. 1 | 8. 3 |
| 9. 3 | 10. 4 | 11. 1 | 12. 2 |
| 13. 2 | 14. 1 | 15. 2 | 16. 4 |
| 17. 3 | 18. 4 | 19. 2 | 20. 2 |
| 21. 4 | 22. 4 | 23. 4 | 24. 4 |
| 25. 2 | 26. 4 | 27. 1 | 28. 1 |
| 29. 3 | | | |

**పంతులు మధుబాబు**
స్కూల్ అసిస్టెంట్
జడ్పీహెచ్ఎస్
వెలువర్తి, మం.వలిగొండ
యాదాద్రి భువనగిరి జిల్లా
9110307773

